లీకేజీలకు మరమ్మతులు

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

నర్సింహులపేట, జూలై 20: మండలంలోని కౌసల్యదేవిపల్లిలో సమస్యలు పేరుకుపోగా అధికారులు శనివారం స్పందించారు. గ్రామంలో సీసీ రోడ్లపై మురుగు నీరు పారుతుండడం, మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలపై 'నమస్తే తెలంగాణ'లో శనివారం 'గ్రామపాలన అస్తవ్యస్థం.. కౌసల్యదేవిపల్లిలో భగీరథ లీకేజీలు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో స్పందించిన అధికారులు వెంటనే భగీరథ పైపులైన్ల లీకేజీలు మరమ్మతు చేయించారు. సీసీరోడ్డుపై మురుగునీరు, వరదనీరు నిల్వకుండా సిబ్బందితో రోడ్డు పక్కన కాలువలు తీయించారు. గ్రామ సమస్యలపై కథనం ప్రచురించి పరిష్కరించేందుకు కృషిచేసిన 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.

మరమ్మతు చేయిస్తున్న కార్యదర్శి అజయ్

నేడు గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు

కురవి, జూలై 20 : గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి సేవాసమితిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు గణపతిపూజ, రుద్రాభిషేకం తర్వాత రమా సహిత సత్యనారాయణవ్రతం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. పాల్గొనే వారు ఇంటి నుంచి బియ్యం, రెండు కొబ్బరికాయలు, విడిపూలు, ఏక హారతితో రావాలని, మిగతా పూజా సామగ్రి సమితి వారే సమకూరుస్తారని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గంగారం, జూలై 20: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాలు కావాలని ఎంపీడీవో అప్పారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జీపీ ఆవరణలో గ్రామసభలో ఎంపీడీవో అప్పారావు మాట్లాడారు. వర్షాల గ్రామాల్లో ఇళ్ల గోడలు నానినా, కుంగినా తమకు సమాచారం అందించాలని సూచించారు. జీపీ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, కార్యదర్శి స్వరూప, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACIDENTS CLAIM TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT HANUMAKONDA

M.V.O.P.No 115 Of 2023

Between:
P. Srinu, S/o.Dharmaiah, Age: 34 years. Occu: Agriculture Coolie, R/o, Chalval, Govindaraopet, Mulugu district, presently Residing at: H.No. 3-7-119, Kumarpally, Hanumakonda district. ...Petitioner

And

1. Tiparapu Shiva
2. Vankdoth Ramesh
3. Banoth Ramesh
4. The Branch Manager Oriental Insurance company ..Respondents

NOTICE

TO
R3) Banoth Ramesh, S/o. Lingya, Age: Not known to the petitioner, Occu: First owner of crime vehicle, R/o. H.No.1-2, Hanumanthuni Gadda, Mahabubabad district.

Whereas above named petitioner filed above M.V.O.P., for claiming compensation against the respondents on account of injuries sustained by the petitioner in a motor vehicle accident. The above case is posted to 08-08-2024 for filing objection if any with regard to the relief sought by the petitioner.

Therefore, it is hereby informed that if you the above addressee has any objections, or claims, in the above subject matter, may appear in person or through an advocate and file your written objections if any, before the above court on 08-08-2024 at 10.30 A.M. otherwise the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
Date: -07-2024, Hanumakonda
Sd/- **T. SRIDHAR, J. MEGHANATH**
ADVOCATES, H.No. 3-8-36,
Kumarpally, Hanumakonda district.

ప్రకటన

ఇందుమూలముగా నాళ్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం - 1 బ్రాంచ్** వారు బచ్చిన బొంబట్లా ప్రకారం యామన్నందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఋణుల హక్కుమ్మ** భర్త : **గిజిర్యా, వయస్సు : 51**సం॥లు, **వృత్తి:** గృహిణి, **నివాసం:** బాల్యతండ గ్రామం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనగా ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తరితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాకు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: గ్రామపంచాయితీ బాల్యతండ (వీరారం) మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిష్ట్రార్ మహబూబాబాద్ వారి పరిధిలో గల బాల్యతండ గ్రామములోని గ్రామపంచాయితీ ఇంటి నెం. 4-24 (Assessment No. 482) నకు సంభంధించిన RCC కప్పు గల గృహ విస్తీర్ణము : 336.87 చ॥ఫీట్లు, రేకుల కప్పు గల గృహ విస్తీర్ణం:336.87 చ॥ఫీట్లు, **డాక్యుమెంట్ నెం. 6552/2023,** గృహముతో సహా మొత్తం ఖాళీ విస్తీర్ణము : 307.14 చ॥గ॥ సమము 256.80 చ॥మీ॥ గల స్థిరాస్తికి హద్దులు:**తూర్పు :** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర :** జర్పుల శంకర్ గారి గృహము మరియు జర్పుల మంగ్య గారి స్థలం, **ఉత్తరం :** జర్పుల మంగ్య గారి గృహము, **దక్షిణము :** జర్పుల మంగ్య గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

గార్ల: పాకాల ఏరు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన ఎస్సై జీనత్‌కుమార్

మత్తడి పోస్తున్న బయ్యారం పెద్దచెరువు

ఎడతెరిపి లేకుండా..

- జిల్లాలో ముసురు పట్టి కురిసిన వర్షం
- బయ్యారంలో అత్యధికంగా 71.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- మత్తడిపోస్తున్న బయ్యారం పెద్ద చెరువు

మహబూబాబాద్ రూరల్/డోర్నకల్, జూలై 20 : జిల్లాలో శనివారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ప్రధానంగా గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. పలు కాలనీలు, కూడళ్లలో నీరు నిలిచింది. లోతట్టు ప్రాంత కాలనీల్లో నీరు నిల్వకుండా సిబ్బందిని అధికారులు అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కాగా, జిల్లాలోని కొత్తగూడ మండలంలో 26.4 మిల్లీమీటర్లు, గంగారంలో 38.2, బయ్యారంలో 71.1, గార్లలో 60.5, డోర్నకల్ 54.1, కురవిలో 48.3, మహబూబాబాద్‌లో 49.5, గూడూరులో 32.4, కేసముద్రంలో 27.4, నెల్లికుదురులో 24.7, నర్సింహులపేటలో 35.5, చిన్నగూడూరులో 45.2, మరిపెడలో 52.4, దంతాలపల్లి 21.1, తొర్రూరులో 23.2, పెద్దవంగరలో 18.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మున్నేరువాగు డోర్నకల్ శివారులో ఉధృతంగా ప్రవహిస్తోంది. మండలంలోని చెరువులు, కుంటల్లో భారీగా వరద చేరింది. వాగులు, చెరువులు, కుంటల వద్ద చేపలవేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు.

ఉధృతంగా పాకాల ఏరు

గార్ల: మండల కేంద్రం సమీపంలోని పాకాల ఏరు శనివారం ఉధృతంగా ప్రవహిస్తోంది. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదతో పాకాల ఏరు నీటిమట్టం పెరిగింది. దీంతో ఎస్సై జీనత్ కుమార్ భారీ గేట్లు ఏర్పాటు చేయించారు. గార్ల నుంచి రాంపురం, మద్దివంచ గ్రామ పంచాయతీల్లో ప్రజలు రాకపోకలను నిలిపేశారు. పాకాల ఏరు ఉధృతిని డీఎస్పీ తిరుపతి, గార్ల బయ్యారం సీఐ భూక్యా రవికుమార్ పరిశీలించారు. పాకాల ఏరుపై హైలెవల్ బ్రిడ్జి లేకపోవడంతో ఏటా వానకాలంలో రాకపోకలు నిలిపేస్తున్నారు. మద్దివంచ, రాంపురం ప్రజలు పాకాల ఏరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నారు.

మత్తడి పోస్తున్న పెద్ద చెరువు

బయ్యారం: ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో కాకతీయులకాలం నాటి పెద్ద చెరువు గరిష్ట నీటిమట్టం 16.5 అడుగులు శనివారం పూర్తిగా నిండి, అడుగు ఎత్తులో మత్తడిపోస్తోంది. దీంతో సందర్శకులు తరలివస్తున్నారు. వినోభానగర్‌లోని తులారం ప్రాజెక్ట్, గౌరారం వట్టివాగు కట్టు మత్తడి పోస్తున్నాయి. బయ్యారం పెద్దగుట్టపై పాండవుల జలపాతం, చింతోని గుంపులోని వంకమడుగు జలపాతం దూకుతుండగా సందర్శకులు తరలివస్తున్నారు. మశివాగు పందిపంపుల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండగా, వట్టివాగుతో మొట్లతిమ్మాపురం ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తహసీల్దార్ సదియా సుల్తానా, సీఐ రవికుమార్, ఎస్సై ఉపేందర్ ఏజెన్సీ గ్రామాలను సందర్శించారు. ప్రజలు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లొద్దని, వాగులు దాటొద్దని, అత్యవసర పరిస్థితుల్లో 100 కాల్ చేయాలని సూచించారు.

ఉప్పొంగిన పాతాళ గంగ

గంగారం, జూలై 20: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాతాళ గంగ పైకి ఉప్పొంగుతోంది. మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట ఉన్న ఓ రైతు పొలంలోని బోరు నుంచి కరెంట్ మోటర్ సాయం లేకుండానే నీళ్లు పైకి ఉప్పొంగి వస్తున్నాయి. ఇల్లందు వెళ్లే ప్రధాన రహదారిలో బాటసారులను ఆకట్టుకుంటోంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్: జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయాలని, ప్రమాదం జరిగిగే 100కు డయల్ చేయాలని ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వాతావరణ శాఖ రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నాయని ప్రకటించిందని, పోలీస్ యంత్రాగం, అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాని, 24గంటల పాటు అందుబాటులో ఉంటుందని, 8712656928 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

జిల్లాలో ఎస్సైల బదిలీలు

మహబూబాబాద్ రూరల్, జూలై 20 : జిల్లాలో పలువురు ఎస్సైలు బదిలీ అయ్యారు. పెద్దవంగర పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వర్తిస్తున్న మహేశ్ వీఆర్ ఖమ్మం, బయ్యారం ఎస్సై ఉపేందర్ పెద్దవంగర స్టేషన్‌కు, డోర్నకల్ ఎస్సై తిరుపతి బయ్యారానికి, ఖమ్మం రూరల్ ఎస్సై కుషాకుమార్ కొత్తగూడకు, కొత్తగూడ స్టేషన్ దిలీప్ ఎస్సై భద్రాద్రి డీఐజికి రిపోర్ట్, ఖమ్మం తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్‌రెడ్డి గూడూరుకు, గూడూరు ఎస్సై నగేశ్ మహబూబాబాద్ టౌన్‌కు, మానుకోట వీఆర్ ఉన్న రమేశ్‌బాబు నెల్లికుదురుకు, నెల్లికుదురు ఎస్సై క్రాంతికిరణ్ వీఆర్‌కు, మహబూబాబాద్ డీఎస్‌బీ రియాజ్‌పాషా మహబూబాబాద్ రూరల్‌కు, మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికారెడ్డి వీఆర్‌కు, డీసీఆర్‌బీ మానుకోట మురళీధర్‌రెడ్డి కేసముద్రంకు, కేసముద్రం స్టేషన్ వంశీధర్ వీఆర్‌కు బదిలీ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

హామీలపై మాట మార్చుతున్న కాంగ్రెస్

ఆదిలాబాద్ ఎంపీ గడం నగేశ్

మహబూబాబాద్ రూరల్, జూలై 20 : ఎన్నికల్లో ప్రజలకు విచ్చలవిడిగా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విస్మరించిందని ఆదిలాబాద్ ఎంపీ గడం నగేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాపా సీతయ్య నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి దశల వారీగా చేస్తామనడం సరికాదన్నారు. మొదట విడత అనేకమంది రైతులకు మాఫీ కాలేదని, వారందరూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, తుడుందెబ్బ నాయకులు వట్టం ఉపేందర్, భాగ్యమ్మ, పొడుగు నర్సయ్య పాల్గొన్నారు.

ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న రైల్వే ప్రయాణికుల కమిటీ

ఇంటర్ సిటీ, శాతవాహన రైళ్ల హాల్టింగ్ కల్పించాలి

గార్ల: గార్లలో ఇంటర్‌సిటీ, శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కల్పించాలని ఆదిలాబాద్ ఎంపీ గడం నగేశ్‌కు శనివారం రైల్వే ప్రయాణికుల కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. విజయవాడ, సికింద్రాబాద్ వెళ్లేందు ఆయా రైళ్ల హాల్టింగ్‌కు సహకరించాలని కోరారు. ఈశ్వర్ లింగం, వజ్రం నాగేశ్వరావు, జడ సత్య నారాయణ, రాజశేఖర్, వెంకన్న, శాంతి కుమార్, దువ్వ సతీశ్ రవి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

తొర్రూరు, జూన్ 20 : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మట్ట సరిత అన్నారు. శనివారం న్యాయసేవా సంస్థ తొర్రూరు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల బాలుర పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాలలో సౌకర్యాలు, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు. ప్రిన్సిపాల్ ఎ.శంకర్, టీచర్ల, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి సరిత

అధ్వానంగా భీముడుతండా రోడ్డు

తొర్రూరు, జూలై 20: మండలంలోని పెద్ద దుబ్బతండా శివారు కాషగూడెం నుంచి భీముడుతండాకు వెళ్లే రోడ్డు పూర్తి అధ్వానంగా మారింది. రోడ్డు మొత్తం గుంతలతోపాటు బురదమయం కాగా కాలినడకన వెళ్లలేని దుస్థితి నెలకొంది. బైకులపై వెళ్లిన అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారు. తండాలోని వారికి ఆపద వచ్చినా, ఎమర్జెన్సీ ఏర్పడితే అంబులెన్స్ రాలేని పరిస్థితి ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తండాకు రోడ్డు వేయాలని తండావాసులు కోరుతున్నారు.

బురదమయంగా మారిన భీముడుతండా రోడ్డు

వీరభద్రుడి సన్నిధిలో మహా అన్నదానం

కురవి, జూలై 20: బెంగళూరుకు చెందిన కాళీ వారాహి శక్తిపీఠం శిష్యబృందం శనివారం కురవి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో మహా అన్నదానం నిర్వహించారు. శక్తిపీఠం గురువు ఆశీస్సులతో శిష్యబృందం దేశంలోని మహిమాన్వితమైన పురాతన ఆలయాలు, శక్తిపీఠాల్లో మహా అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికే వారణాసి, అరుణాచలం, అమరావతి, శ్రీశైలం వంటి ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేసినట్లు శిష్యబృందం తెలిపింది. భక్తులు ఎవరైనా మహా అన్నదానంలో పాల్గొని, సేవ చేయాలనుకునేవారు సెల్ నంబర్‌కు 9121297122కు సంప్రదించాలని కోరారు.

అన్నదానం చేస్తున్న శిష్యబృందం

ఆలయంలో చోరీ

కేసముద్రం, జూలై 20 : మండలంలోని ధన్నసరి శివారు సబ్‌స్టేషన్ తండా దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తులు దుర్గమ్మ ఆలయంలో తలుపులు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. దుర్గమ్మతల్లికి అలంకరించిన సుమారు 500 గ్రాముల వెండి ఆభరణం, హుండీలో ఉన్న నగదు దొంగిలినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పరామర్శ

కేసముద్రం, జూలై 20: మండలంలోని తాళ్లపూసపల్లికి చెందిన తీగల కృష్ణారెడ్డి తండ్రి భిక్షమయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్ శనివారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎర్రంశెట్టి అశోక్, గోపాల శ్రీనివాస్‌రెడ్డి, గండి వీరేందర్‌గౌడ్, కొండేటి కళాధర్ ఉన్నారు.

కుమ్మరికుంట్లలో కొండచిలువ

దంతాలపల్లి, జూలై 20 : మండలంలోని కుమ్మరికుంట్లలో శనివారం గ్రామస్తులు కొండచిలువను చంపేశారు. రెండు రోజులుగా మోస్తరు వర్షం కురుస్తుండగా వాగుల వెంట నీరు వస్తోంది. దీంతో గ్రామస్తులు చేపల కోసం వలలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని పెద్ద చెరువులో వేసిన వలలో పది అడుగుల కొండచిలువ చిక్కింది. బయటకు తీసిన తర్వాత దాన్ని చూసి గ్రామస్తులు భయాందోళనకు గురై పెద్ద కర్రలతో చంపేశారు.

బంజరతండాలో జ్వరంతో ఒకరి మృతి

బయ్యారం, జూలై 20 : జ్వరంతో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని బంజరతండాలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన ఇస్లావత్ దశ్‌సింగ్(38) కొంతకాలంగా కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడు. మూడు రోజుల క్రితం తీవ్ర జ్వరం రావటంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్సపొందుతూ మృతిచెందాడు. అతడికి భార్య, ఆరునెలల బాబు ఉన్నాడు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గంగారం/గూడూరు, జూలై 20 : వానకాలం సీజన్‌లో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రత్యూష సూచించారు. శనివారం మండలంలోని పందెం, కొడిశలమిట్ట గ్రామాల్లో వైద్యశిబిరం నిర్వహించారు. 145 మందికి వైద్యపరీక్షలు చేయగా, అందులో 12మందికి జ్వరం వస్తుండడంతో మందులు అందించారు. ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే పీహెచ్‌సీకి రావాలన్నారు. ఏఎన్‌ఎంలు నిర్మల, రమ, ఆశవర్కర్ భారతి పాల్గొన్నారు. గూడూరు మండలం భూపతిపేట పంచాయతీ పరిధి కారంపొడితండా, శ్రీహనుమాన్‌లో అయోధ్యపురం పీహెచ్‌సీ వైద్యురాలు యమున వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ యమున మాట్లాడుతూ మొత్తం 76 మందికి వైద్య పరీక్షలు చేయగా, ఐదుగురు జ్వరంతో బాధపడుతున్నారని, రక్తనమూనాలు ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఎంసీహెచ్ డాక్టర్ దేవేందర్, నరేశ్, సర్ధార్, నరేందర్‌రెడ్డి, కృష్ణ, కవిత, రజిత పాల్గొన్నారు.

వృద్ధురాలికి వైద్యం చేస్తున్న మండల వైద్యాధికారి ప్రత్యూష

ఆర్థికసాయం

గార్ల, జూలై 20 : మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన ఉప్పరపల్లి పద్మ ఇల్లు వర్షానికి కూలింది. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. తహసీల్దార్ రవీందర్, ఎస్సై జీనత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు కట్టా శ్రీనివాస్, భూక్యా నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

దంతాలపల్లి/నర్సింహులపేట, జూలై 20 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని డీఈవో రామారావు అన్నారు. దంతాలపల్లి మండలంలోని జడ్పీ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో డీఈవో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం కృష్ణయ్య, జీసీడీవో విజయకుమారి, సంతోష్, శ్రీదేవి, వేణుమాదవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నర్సింహులపేట మండలంలోని కేజీబీవీలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో డీఈవో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాన్ని పరిశీలించారు. మరుగుదొడ్లు, బాత్‌రూంలో నీరు బయటకు వెళ్లడం లేదని, పైపులు ఏర్పాటు చేయాలని సూచించారు. డీసీడీవో విజయకుమారి, ఎస్‌వో స్వప్న ఉపాధ్యాయులు ఉన్నారు.

దంతాలపల్లిలో కేజీబీవీ ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు దంతాలపల్లిలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ)ని ప్రారంభించనున్నట్లు డీఈవో రామారావు తెలిపారు. ప్రస్తుతం ఈ కేజీబీవీని గర్ల్స్ హాస్టల్‌కు అటాచ్‌గా మోడల్ స్కూల్ నర్సింహులపేట భవనంలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను 6, 7వ తరగతులకు ఆంగ్ల మాధ్యమాల్లో అడ్మిషన్లు తీసుకోనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌ను సంప్రదించాలని సూచించారు.

దాట్ల పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో రామారావు

తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి

డోర్నకల్, జూలై 20: విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంవో) ఆజాద్ చంద్రశేఖర్ సూచించారు. శనివారం సీరోలు మండలం మన్నెగూడెం జడ్పీ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దాలన్నారు. హెచ్‌ఎం విత్తనాల సుధాకర్, ఇందిరారాణి, హచ్య, ప్రశాంతి, రామయ్య, విక్టోరియా, నర్సయ్య, విజయకుమారి, మాధవి పాల్గొన్నారు.

15బస్తాల నల్లబెల్లం పట్టివేత

ఇద్దరి అరెస్ట్.. వాహనం సీజ్

అరెస్ట్ చూపుతున్న ఎస్సై విజయ్‌రాంకుమార్

కురవి, జూలై 20 : గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటికను పోలీసులు శనివారం పట్టుకున్నారు. సీరోలు ఎస్సై విజయ్‌రాంకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్‌కు చెందిన రాజేందర్, ఆలకుంట్ల రవి టాటా సఫారీ వాహనంలో కాంపల్లి శివారు బీల్యానాయక్ తండా జీపీ పరిధిలోని పలుకుబోడు తండాలో శుక్రవారం రాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా 15బస్తాల (7.50 క్వింటాళ్ల) నల్లబెల్లం, క్వింటాల్ పటిక ఉన్నట్లు గగుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిద్దరినీ అరెస్ట్, వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. కేసులో మరో ఇద్దరి ప్రమేయం ఉండగా వారిని విచారించనున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

పెద్దవంగర, జూలై 20: మండల కేంద్రానికి చెందిన చిలుక సోమయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి రూ.2వేలు బీఆర్ఎస్ నాయకులు అందించారు. భిక్షపతి, వెంకటయ్య, మహేశ్, ఎల్లయ్య, వెంకన్న, వీరయ్య పాల్గొన్నారు.

ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీ

గూడూరు, జూలై 20 : మండలంలో ట్రాక్టర్ల బ్యాటరీ దొంగలు రెచ్చిపోతున్నారు. రాత్రి ఆరుబయట, ఇంటిముందు నిలిపిన ట్రాక్టర్ల బ్యాటరీలను చోరీ చేస్తున్నారు. దీంతో వాటి యజమానులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గూడూరు, అయోధ్యపురం, పొనుగోడు, చిర్రకుంటతండాల్లో రైతుల ట్రాక్టర్లకు ఉన్న బ్యాటరీలను దొంగలు రాత్రి బాక్స్‌లకు ఉన్న తాళాలను పగులగొట్టి అపహరిస్తున్నారు. ట్రాక్టర్ ఉన్న ఇనుప పట్టీలను సైతం దొంగలిస్తున్నారు. వ్యవసాయ సీజన్ కావడంతో పొలాలు దున్నేందుకు ట్రాక్టర్లు నడపలేని పరిస్థితి ఉందని వాటి యజమానులు వాపోతున్నారు. ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేశామని, దొంగలను పట్టుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

గూడూరు, జూలై 20: ఇతర పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు శనివారం ఘనంగా సన్మానం చేశారు. అయోధ్యపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులను కొన్నేళ్లుగా తీర్చిదిద్ది బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల